


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 19 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 113 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

లోతట్టు ప్రాంతాలు జలమయం




# రాసి పెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా
- రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్లాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన





**కొల్లాపూర్,జులై 18:** పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా



# ఉమ్మడి ఏపీకన్నా.. కేసీఆర్ హయాంలోనే దోపిడీ

- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
- కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



కొల్లాపూర్,జులై 18: తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,జులై 18:** హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన



# ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి



నాగార్జునసాగర్,జులై18: రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.

# రాసి పెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు
విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

హైదరాబాద్,జులై 18: నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్ని జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్‌ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని
ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు- వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ఉమ్మడి ఏపీకన్నా.. కేసీఆర్ హయాంలోనే దోపిడీ

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన
పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఛత్తీస్‌ఘఢ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

రాయ్‌పూర్,జులై18: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడించారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## ఫామ్ హౌజ్‌లో శిశుపాలుడు

### దుబాయ్‌లో కేదార్‌నాథ్‌తో ఉన్న సంబంధం ఏమిటో
### నీటి పంపకాలపైచర్చ జరిగితే ఎందుకీ విమర్శలు
### కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల



హైదరాబాద్,జులై 18: సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బకు కుదేలై మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత దోచుకుంటామని కలలుగన్న కేసీఆర్ కుటుంబం ఆలోచనలను ప్రజలు ముందే గ్రహించి.. వారిని ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చామల మాట్లాడారు.కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలింది. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిందెవరు? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముందని అన్నారు. గతంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారు. గతంలో జీవోలపై మంత్రులకే తెలియకుండా చేశారు. ఇప్పుడు రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నారు.
కేంద్ర జలశక్తి శాఖ ఇరురాష్ట్రాల సీఎంలను దిల్లీకి పిలిపించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే వారిని రప్పించినట్లు- ప్రెస్‌నోట్‌కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ బిఆర్ఎస్ నేతలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టారు. ఇలా చేయడం సరికాదని చామల పేర్కొన్నారు. ఈ మేరకు దుష్ప్రచారం చేయడాన్ని కేటీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేండ్లు అబద్దాలు ఆడిన శిశు పాలుడు పామ్ హౌస్ లో పడుకుండు.. కేటీఆర్ రెండు వేసుకొని ఖమ్మం పోయినట్లు ఉండు అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరగా ఐదేండ్లు పూర్తి కావాలని కేటీఆర్ తహతహలాడుతుండని , రేవంత్ రెడ్డి లీకు వీరుడా.. గ్రీకు వీరుడా.. అనేది ఫామ్ హౌస్ కు పోయి మీ నాయనను అడుగు చెప్తడు అని ఆయన వ్యాఖ్యానించారు. వైట్ ఛాలెంజ్ చేసి వెంట్రుకలు, కిడ్నీ, లివర్ ఇస్తా అని ఇచ్చి ఉంటే ఈ డౌట్ వచ్చేది కాదని, కేదార్ తో హైలైట్ పబ్ పెట్టించింది ఎవరు అని అన్నారు. అంతేకాకుండా.. ప్రగతి భవన్ లో ఉండి ప్రగతి లేని పాలన చేశారని, కనీసం మంత్రులకు చెప్పకుండా జీవోలు విడుదల చేశారన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బనకచర్ల మీద చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి ఆబద్దాలు చెప్పిండని కేటిఆర్ అంటుండని, రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల మీద చర్చ అని కేంద్ర జలశక్తి లేక విడుదల చేసిందన్నారు. మీ అయ్య లెక్క అపెక్స్ మీటింగ్ కు పోకుండా తప్పించుకోలేదని, వ్యాపారం కోసం దోచుకుందామని ఫోన్ ట్యాప్ చేసిండు అనుకున్నా అని, సొంత చెల్లె ఫోన్ కూడా ట్యాప్ చేసిన దుర్మార్గుడు
కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పాస్ అయినా కాకున్నా బీసీలకు 42శాతం ఇస్తా అని చెప్పగలవా?దమ్ముందా కేటీఆర్ నీకు? అని ఆయన సవాల్ విసిరారు.

## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

## కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

### రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన
### రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా
### కెటిఆర్,హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్

హైదరాబాద్,జులై 18: కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెటిఆర్,హరీష్‌రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సె-టైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీ-ఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సె-టైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ- ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డు పెట్టు-కోవాల్సిన అవసరం మాకేంటి? కేటీ-ఆర్ జోకులు వేస్తున్నాడు. రేవంత్‌కు కేసీఆర్‌కు క్రేజ్ ఉంది. కేటీ-ఆర్, హరీష్‌లకు క్రేజ్ ఉండడం ఏంటి? కేసీఆర్ ఉన్నన్ని రోజులే కేటీ-ఆర్, హరీష్ రావుకు ఉనికి ఉంటు-ంది. అసెంబ్లీలో రేవంత్ ఉంటాడు కాబట్టే కేసీఆర్ రావడానికి
భయపడుతున్నారు. అసెంబ్లీ పెట్టమని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం భయపడుతుంది. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు... ఫైటర్. కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ చేసింది మామూలు ఓవర్ యాక్షన్ కాదు. హరీష్, కేటీ-ఆర్,



బండి సంజయ్ అచానక్ లీడర్లు' అంటూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన కామెంట్స్ చేశారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగం అయ్యి బనకచర్ల గురించి మాట్లాడినట్లు-న్నారన్నారు. ఫస్ట్ -టైం మంత్రి కాబట్టి అవగాహన లేకుండా ఎజెండాలో లేని అంశాన్ని మాట్లాడారని తెలిపారు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనేలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు

## కర్నాటక సిఎం సిద్దరామయ్య కీలక నిర్ణయం

### అభివృద్ధి కింద ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్

బెంగళూరు,జులై18కర్ణాటక ము ఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలంతా ఆనందంగా ఉన్నారు. నియోజకవర్గంలో తమ కోరుకున్న విధంగా పనులు చేసుకోవచ్చని భావిస్తున్నారు. అయితే పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీ-వల ఎమ్మెల్యేలు మొరపెట్టు-కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో
కీలకమైన ప్రాజెక్టులు కుంటు-పడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ- సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ- సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది.



# మహిళలు వ్యాపారంలోనూ రాణించాలి

**ఇందిరా మహిళ శక్తి కింద ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటులి**
**రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలో 23 కేటాయింపులి**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లో మూడు దుకాణాలు ప్రారంభం**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-18(అక్షరం న్యూస్)**

మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లాలోని ముస్తాబాద్ మండలం ఆవునూరు గాయత్రి గ్రామైక్య సంఘం, ఎల్లారెడ్డిపేటలో చైతన్య గ్రామైక్య సంఘం, కోరుట్లపేటలో భాగ్య శ్రీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఏర్పాటు చేసి శుక్రవారం వాటిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు.

త్వరలో రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు.

జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ముందుగా 3 ప్రారంభించామని, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమముని వెల్లడించారు మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు ఉత్తమ సేవలు అందించాలని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి నర్సిములు, అవునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల నవీన్ స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

**-రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**-అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు**
**-కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ**
**-కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్‌చార్జ్‌గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం**





**కొత్తగూడెం జులై 18 (అక్షరం న్యూస్)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.

**ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం**



పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం**

దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.

ఈ సమావేశాల్లో తూము చౌదరి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

**భద్రాచలం జూలై 18 (అక్షరం న్యూస్)**

ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా స్వసక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులు తయారు చేసి వాటిని అమ్మకాలు జరుపుకోవడమే కాక ఐటీడీఏ ఎంఎస్ఎం ఈ గ్రూప్ మహిళలు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత లండన్ వరకు చేరుకొని ప్రధాని నోట మన భద్రాచలం పేరు రావడం ఎంతో గొప్ప విషయం అని, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ రేల మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం సందర్భంగా వివిధ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన ఆరు రకాల సబ్బులు షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, ఇతర రకాల పచ్చళ్ళు, న్యూట్రి మిక్స్, న్యూట్రి డ్రైమిక్స్, రాగి జావా, జొన్న జావా తయారుచేసి ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చి గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. వారు తయారు చేసిన వస్తువులు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలన్నారు. వారు తయారు చేసే సబ్బులు షాంపూలు వివిధ రకాల ఔషధ గుణాలు కలిగిన వనమూలికలు కలిపి శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని పదార్థాలు సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఔషధ గుణాలు కలిగిన వస్తువులు ఇంటిల్లిపాది వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. భద్రాద్రి శ్రీరామ జాయింట్ లీయబిలిటీ మహిళా గ్రూపు సభ్యులు, శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ మహిళాగ్రూప్ సభ్యులు, ఓం శక్తి మహిళా ప్రొడక్ట్స్, భద్రాద్రి మిల్లెట్, లక్ష్మీ గణపతి, దమ్మక్క జాయింట్ లియాబిలిటీ గ్రూప్ సభ్యులు రాగి, సజ్జలు, కొర్రలు మరియు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారు చేసే మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, మునగ, కరివేపాకు కారంపొడి, మామిడికాయ, గోంగూర పచ్చళ్ళు అమ్మకాలు జరుపు కుంటున్నారని, వీరు అమ్మకాలు జరుపుకోవడానికి దేవస్థానం ప్రాంగణం, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం అవకాశం ఇవ్వడమే కాక వీరికి మార్కెట్ సౌకర్యం కల్పించడానికి కృషిచేసిన ఐటీడీఏ పీవో కు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.అనంతరం వారు తయారు చేసిన సబ్బులు షాంపూలు ఇతర వస్తువులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపు లడ్లు మహిళలు మంత్రి అందించారు.

ఈ కార్యక్రమంలో గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, సమ్మక్క, లలిత, సున్నం ఈశ్వరి, సున్నం స్వాతి, వసుంధర, జగ్గా కుమారి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీమహాదేవ స్వామి ఆలయంలో శాకంబరీ అలంకరణలో పార్వతి అమ్మవారు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 18:**

మండల కేంద్రంలోని శ్రీమహాదేవస్వామి ఆలయంలో సంపూర్ణ శాకంబరీ అలంకరణలో పార్వతి అమ్మవారు శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. కరువు, కాటకాలను దూరం చేసి వర్షాలు కురిసి అందరూ సుభిక్షంగా ఉండేటట్లు ఆశీర్వదించు అమ్మా...అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులదర్శనానికి ఏర్పాట్లు చేశారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్, ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయి తిరిగినటువంటి మహిళను తిరిగి కుమారుని వద్దకు చేరవేసిన బ్లూ కోర్టు సిబ్బంది.



**మహబూబాబాద్/కేసముద్రం/జూలై 18(అక్షరం న్యూస్):-**

కేసముద్రం మండలం కేంద్రంలో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతూ ఉన్నటువంటి మహిళ నెల్లికుదురు మండలం,నరసింహుల గూడెం గ్రామానికి చెందిన రామనర్సమ్మ,భర్త వెంకన్న శుక్రవారం నాడు మహిళా ఆచూకీని తెలుసుకుని కుమారుడు ఉమేష్ కు అప్పగించిన బ్లూ కోర్టు సిబ్బంది రామకృష్ణ, వెంకన్న అని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

## మృతుని కుటుంబం కు బియ్యం అందచేసినఫ్రెండ్స్ యూత్



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-18(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలకేంద్రం లో క అనారోగ్యంతో బాధపడుతూ మద్ది కుంట రమేష్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ముస్తాబాద్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పరామర్శించారు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు యూత్ సభ్యులకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

దాతలు ఇంకా ఎవరయినా ముందుకు వచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లు ఉంటే ఫ్రెండ్స్ యూత్ కు సమాచారం అందచేస్తే వారి కుటుంబాలకు మా వంతు సాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## మహిళా సమస్యల పరిష్కార వేదిక “శుక్రవారం సభ”

**కరీంనగర్ జూలై 18 (అక్షరం న్యూస్)**

శుక్రవారం సభ వేదికగా మహిళలకు కావలసిన అన్ని రకాల సహాయం, సమాచారం ఇస్తున్నామని, వారి సమస్యకు పరిష్కార మార్గం చూపుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళల హక్కులు, చట్టాలు వారికి ఉన్న సదుపాయాలు, సౌకర్యాలను అధికారులు తెలియజేస్తారని అన్నారు. మహిళలకు ఉన్న ప్రభుత్వ పథకాల గురించి కూడా విషయాలను ఇక్కడ అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు శుక్రవారం సభలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని పేర్కొన్నారు. ప్రతి నెలా బిపి, షుగర్ మాత్రలు అవసరమయ్యేవారు శుక్రవారం సభలో ఏర్పాటు చేసే మెడికల్ క్యాంపులో ఉచితంగా పొందవచ్చని అన్నారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 40 రకాల పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఈ పరీక్షల్లో ముందుగానే గుర్తించి నయం చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం పొందాలని, అవసరమైతే వ్యాధి తీవ్రతను బట్టి ప్రైవేట్ ఆసుపత్రికి రిఫర్ చేసి పది లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని, అక్కడ బలవర్ధకమైన ఆహారంతో పాటు చక్కటి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారని తెలిపారు.

# మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి








**భద్రాచలం జులై 18 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను లక్షాధికారులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ రేల మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి వచ్చిన ఆయనను మహిళలు బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పీఓ రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలు, మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రభుత్వం మహిళల ఉన్నతికి ఇస్తున్న ప్రోత్సాహకాలను గురించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంచి కొలిమిలో పెట్టిన మహిళా శక్తి కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నా ఆడబిడ్డలకు ఒక భరోసా భద్రత గడిచిన 18 నెలల్లో మీ కష్టం ఫలితంగా వచ్చిన ఈ ప్రభుత్వం ఇది మాటల ప్రభుత్వం కాదు. చేతల్లో చూపే ప్రభుత్వం. పేదలకు అండగా నిలబడే ఇందిరమ్మ పాలన ఇప్పుడు తిరిగి ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకుందని తెలిపారు. గత పాలకులు పావల వడ్డీ పథకాన్ని రద్దు చేసి, మహిళలకు ఆర్థికంగా కుదేలయ్యేలా చేశారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం గత 18 నెలల్లో రూపాయలు 856 కోట్ల వడ్డీ మాఫీ చేసి లక్షలాది మహిళలను తిరిగి భరోసా కలిగే స్థితికి తీసుకొచ్చిందని వివరించారు. ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్న కోటి మందిని కోటీశ్వరులుగా చేయాలనే ఆలోచన కేవలం హామీ కాదని కార్యరూపం దాలుస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం తొలి 24 గంటల్లోనే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించిందని, నెలకు సగటున ప్రతి మహిళ రూపాయలు 2500 నుండి 400 రూపాయల వరకు ఆదా చేసుకునే స్థితి ఏర్పడిందని అన్నారు. అలాగే రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ ద్వారా రూపాయలు 10 లక్షల వరకు మెరుగైన వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఐదు లక్షల గృహ నిర్మాణ సహాయం వంటి పథకాలు మహిళల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని రైతుబంధు, పంట పెట్టుబడి సాయం రూపాయలు 21 వేల కోట్ల రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల నిధులు జమ వంటి చర్యల ద్వారా రైతులలో ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు. నూతనంగా 60 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ తో పాటు త్వరలోనే మరో 40,000 నియామకాలు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మంది అర్హులకు రూపాయలు ఐదు లక్షలు మంజూరు చేసిందని, భద్రాచలం నియోజకవర్గం 24 కోట్ల 57 లక్షల 65 వేల 487 రూపాయలు కేటాయించామని, ప్రతి సోమవారం ఫౌండేషన్ నుంచి ఇందిరమ్మ గృహ ప్రవేశం వరకు ప్రభుత్వం నికార్సైన చర్యలు తీసుకోబోతుందని వివరించారు. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఇందిరమ్మ పేరు చెప్పగలిగే ప్రభుత్వం మేము ఇచ్చిన హామీ నెరవేర్చే ప్రభుత్వం మహిళలకు గౌరవం, రైతుకు మద్దతు యువతకు అవకాశాలు ఇదే మా పాలనకు గుర్తింపు అని అన్నారు. ఉగాది నుండి పేద్దోళ్ళు తినే సన్న బియ్యం ప్రతి పేదవారికి అందిస్తున్నామని, గత 10 సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులు మా ప్రభుత్వం సుమారుగా రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల మంది పేర్లు పాత రేషన్ కార్డులో జమ చేయడంతో పాటు 5,73,000 కొత్త కార్డులు కూడా ఈనాడు ఇచ్చుకోవడం జరుగుతుందని ఈ కార్డులలోఅందించడమే కాక రేషన్ కార్డులో బిడ్డ, మనవడు, మనవరాలు పుడితే వాళ్ల పేరు కూడా నమోదు చేసే కార్యక్రమం గత మూడు రోజుల నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. భద్రాచలం నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని రెండో విడతగా చాలామందికి అందజేయడం జరిగిందని ఇంకా 3500 ఇండ్లు ఇవ్వడానికి ముందుకు వస్తున్నామన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లోని మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని, ఏ పథకాలు ప్రవేశపెట్టిన ముందుగా మహిళలకే ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. దానిలో భాగంగా అర్హత గల మహిళ సభ్యులను సంఘాలలో చేర్చుకొని వారు ఆర్థిక స్వాలంబనతో పెట్టుబడులు పెట్టుకొని జీవించడానికి మొత్తం సంఘాలు 3990 సంఘాలలో 39,389 మంది సభ్యులు ఉన్నారని, బ్యాంకు లింకేజీ ద్వారా 268 మంది స్వయం శాఖ సంఘాలకు రూపాయలు 17.64 కోట్లు, వడ్డీ లేని రుణాలు 200673 స్వయం సహాయక సంఘాలకు 3.23 కోట్లు, లోన్ భీమా మరియు ప్రమాద బీమా 17 మంది సభ్యులకు 22,49,2030, మహాలక్ష్మి పథకం 3 మండలాలలో బస్సులకు 2,08, 404 రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయబడిన స్టిచ్చింగ్ సెంటర్ల ద్వారా స్కూలు యూనిఫామ్స్ సంవత్సరానికి 16,973 యూనిఫామ్స్ చొప్పున రెండు గదుల పుట్టించడం జరిగిందని వీటికి సంబంధించిన పట్టుకుని చార్జీలు ప్రభుత్వం వారు రెండు జతలు కలిపి మొత్తం 25 లక్షల 45950 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మహిళా సంఘాల సభ్యుల చే ఏర్పాటు చేయబడిన స్టిచ్చింగ్ సెంటర్ల ద్వారా యూనిఫామ్స్ సంవత్సరానికి 13952 యూనిఫామ్స్ ఒక జత కొట్టడం జరిగింది వీటికి సంబంధించి కొట్టుకోని చార్జీలు ప్రభుత్వం వారు ఒక జతకి 10 లక్షల ఒక వెయ్యి నాలుగు వందలు మంజూరు చేయడం జరిగిందని, భద్రాచలం నియోజకవర్గం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు 2005 పనులకు 7.57 కోట్లు మంజూరు అయ్యాయని అలాగే పెరటి కోళ్ల పెంపకం, కోళ్ల ఫారం, పాడి గేదెలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు గాను నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం మహిళలకు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు, లోన్ బీమా ప్రమాద బీమా పథకాలకు సంబంధించిన చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీఓ బి రాహుల్, డిఆర్ డిఓ విద్యా చందన, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత



**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల**

**అన్ని పథకాలు మహిళల పేరునే..**

**ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే**

**సంక్షేమ కార్యక్రమాలు ఆపే ప్రసక్తే లేదు**

**ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్న మంత్రి తుమ్మల**

**ఖమ్మం జులై 18 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మొదటి సంవత్సరం 21 వేల కోట్లు అందించామని, రెండో సంవత్సరం ఇప్పటికే 6 వేల కోట్లు మహిళలకు అందించినట్లు తెలిపారు. మహిళల రుణాల రికవరీ 99 శాతం, కొన్నిచోట్ల 100 శాతం ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే, స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని, సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు. రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు, గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తామన్నారు.

కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, లోన్లు, ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదని, ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం తో వెలుగుమట్ల అర్బన్ పార్క్ జిల్లాకు ఒక మంచి ఆస్తి అని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేసి, ప్రజలు ఒక గంట పార్క్ కు వచ్చి, వాకింగ్ చేస్తే, అన్ని బాధలు మర్చిపోయి, ఆహ్లాదంగా గడిపేలా చర్యలు చేపడతామన్నారు. ఫెన్సింగ్ చేసి, జంతువుల తెచ్చి, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, ఒకదాని వెంట ఒకటి అన్ని సౌకర్యాలు కల్పించి భవిష్యత్తులో బ్రహ్మ%శీ%డమైన పార్క్ గా, హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్క్ కు ప్రజలు వచ్చినట్లు, అర్బన్ పార్క్ ను తీర్చిదిద్దుతామన్నారు.

ఖిల్లా రోప్ వే పనులు చేపట్టి, టూరిజం, మునిసిపల్ శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని, ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా పరిస్థితులు సృష్టిస్తామని అన్నారు. ఖమ్మం పచ్చగా, పరిశుభ్రంగా, ఆనందంగా ఉండేలా అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి, వారికి 5.6 కోట్ల రూపాయలు, వడ్డీ లేని రుణాలు అందించి, అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు.

జిల్లాలో 9 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండి, రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నామని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 2700 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రమాద భీమా, లోన్ భీమా, జిల్లాలో 20 వేల కొత్త రేషన్ కార్డులు, 60 వేల కొత్త సభ్యుల చేర్పు, ఒక్కో సభ్యునికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 3వేల నూతన రేషన్ కార్డుల జారీ జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు 1.18 కోట్లు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 2958 సంఘాలలోని 29580 మంది సభ్యులకు 2.81 కోట్లు, ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 3.99 కోట్ల వడ్డీ లేని రుణాలు, మరణించిన 15 మంది సభ్యులకు రూ. 11.76 లక్షలు లోన్ భీమా మంజూరు చేసి, సంబంధిత సంఘాలకు చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆర్యోగ కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి**

**వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి**

**కామేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జులై 18 (అక్షరం న్యూస్)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న సోహాయిల్ తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలు తనిఖీ చేశారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ ఏం ఏం బాధ్యతలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిట్ లు ఎంత మంది, సిబ్బంది ఎంత మంది ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి క్యాలండర్ గురించి అడిగి అప్ డేట్ చేయక పోవడంతో వెంటనే చేయాలన్నారు. స్టాఫ్ టూర్ ప్రోగ్రామ్స్ ఖచ్చితంగా నమోదు చేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పిదపనే టూర్ ప్రోగ్రామ్స్ లో నమోదుచేసి వెళ్లాలని అన్నారు. ఏఎన్సీ రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంసిహెచ్ పోర్టల్ లో అప్ డేట్ చేయాలన్నారు. గర్భిణులకు అందించు వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, సిబ్బంది అందుబాటులో ఉన్నందున సాధారణ ప్రసవాలలో రిస్క్ కేసులు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 సబ్ సెంటర్లు, 64 మంది ఆశాలు ఉన్నారని, ఇడిడి ప్రకారం గర్భిణులను ఫాలో అప్ చేయాలన్నారు. ప్రసవాలు కనీసం 30 జరగాలన్నారు. శుక్రవారం డ్రై డే ను పాటించాలన్నారు. ఎన్ని ఓపి ఎంత మంది వస్తున్నది, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా కేసులు ఎన్ని నమోదు అయినవి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందుల జాబితా తయారుచేసి, మందులు స్టాక్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. అనంతరం పశు వైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్స కు వచ్చిన మేకలను కలెక్టర్ పరిశీలించారు. సోమాటైటిస్ తో మేకలు బాధపడుతున్నట్లు పశు వైద్య అధికారి తెలిపి, మందులు సరఫరా కావాలన్నారు. భవనం శిథిలావస్థకు చేరినందున పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా వైద్యాధికారిణి డా. శిరీష, పశు వైద్య అధికారి డా. జి. నాగులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ను కలిసిన బిజేపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 18(అక్షరం న్యూస్ ):-** కరీంనగర్ లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఆయన స్వగృహంలో కేసముద్రం మండలం కాట్రపల్లి కి చెందిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరికిపండ్ల అశోక్ శుక్రవారం నాడు కలిశారు. మంత్రి బండి సంజయ్ కు అశోక్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో వెనుకబడిన తరగతుల వర్గాలకు ఉద్దేశించిన పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ఎక్కువ మందికి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని మంత్రికి చెప్పినట్లు ఆయన వివరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 18(అక్షరం న్యూస్ ):-** కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వనమహోత్సవాన్ని శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కళాశాల పరిసరాల్లో విద్యార్థులు,అధ్యాపకులు కలిసి పలు మొక్కలను నాటి పచ్చదనం అభివృద్ధికి సహకరించారు.మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులు స్వయంగా తీసుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా డా.రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి దానిని పెంచుకుంటే భవిష్యత్ తరం కోసం ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించగలుగుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి,చింతేటి మైసయ్య,గడిదెల రాజు, ఉడుత రవి,యాదగిరి,సోమ ప్రవీణ్,మహమ్మద్ మున్ని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నాతకోత్సవం మాస్ కమ్యూనికేషన్ విభాగంలో డాక్టరేట్‌ను పొందిన వంగాల సుధాకర్



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 18(అక్షరం న్యూస్ ):** -తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్‌లో బుధవారం నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో మాస్ కమ్యూనికేషన్ విభాగంలో డాక్టరేట్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చాన్స్ లర్ జిష్ణుదేవ్ వర్మ చే డాక్టరేట్ పొందిన కేసముద్రం స్టేషన్ కు చెందిన వంగాల సుధాకర్. మాస్ కమ్యూనికేషన్ విభా గంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కంకట రాజారాం పర్యవేక్షణలో తన పిహెచ్ డి పూర్తి చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తనకు సహకరించిన గురువులకు, స్నేహితులకు ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తోపుచర్ల యాదగిరి రావు కి, డాక్టర్ కకంటం రాజారాం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం..

**రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు**
**కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ**
**కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 18 జూలై /అక్షరం న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరైె మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

## ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్‌లో ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఈ 15 రోజుల వ్యవధిలో ఆధార్ అప్డేషన్ కు కావలసిన డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోవాలి**

**ఆధార్ అప్డేట్ ప్రత్యేక క్యాంపు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -18 అక్షరం న్యూస్**

ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ లో ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు ఉండాలని అన్నారు. ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులు పేరు స్పెల్లింగ్ పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా ప్యాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిటెడ్ చేసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ , 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ కోసం బయట 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఈ క్యాంపులో అవసరం లేదని అన్నారు. ఆధార్ అప్డేషన్ అవసరం ఉన్నవాళ్లు ఈ 15 రోజుల వ్యవధిలో కావలసిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసే ఆధార్ అప్డేట్ క్యాంపు ను అవసరమైన ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై- 18 అక్షరం న్యూస్**

మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలలను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మడిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ఉషన్నపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి అంకంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మడిపల్లి, ఉషన్నపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మడిపల్లి పాఠశాలలో ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మొట్లపల్లిలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ముఖ్యంగా పాఠశాల ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రవణ్, మండల విద్యాశాఖ అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..

**పినపాక నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..ఈఎస్ఐ ఆసుపత్రి స్థాపనకు ముందడుగు..**

**సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం ఆయకట్టుకు సాగునీరు అందజేస్తాం..ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /బూర్గంపాడు.అక్షరం న్యూస్/ జులై 18:** పినపాక నియోజకవర్గ పరిధిలోని బూర్గంపాడు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభా ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పినపాక నియోజకవర్గం పరిధిలో మహిళా మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కల్పిస్తున్న పథకాల గురించి ప్రగతి నివేదికను తెలియజేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు .గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాలేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు.గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత


రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు.గత పాలనలో 18%-%60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15%-%65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. పినపాక నియోజకవర్గానికి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.

అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల రాసిన కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం లోని సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని తెలిపారు. పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ మారుమూల గిరిజన ప్రాంతంలో పొల్యూషన్ కూడా అధికంగా ఉంటుందని, కార్మికుల వైద్య సేవల కోసం రెవెన్యూ శాఖ మంత్రిగా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతమైన పినపాక మరియు భద్రాచలం నియోజకవర్గం వర్షాకాలం వచ్చిందంటే ముంపు ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించేవారని, ముంపు ప్రాంత ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.



**పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..**

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పినపాక నియోజకవర్గం లో 4700 స్వయం సహాయక సంఘాలలో 46వేల మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం ద్వారా కుటుంబం, గ్రామం మరియు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆర్థిక మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ బండ, మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యు, రేషన్ కార్డులు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో ఇప్పటికే 4500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యం అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు మంజూరు, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సు నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దోమలపాడు ప్రాజెక్టు అభివృద్ధి కోసం నిధులు కేటాయించవలసిందిగా మంత్రిని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆసుపత్రి స్థాపన మరియు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని మంత్రిని కోరారు.



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ..**

ఇందిరా మహిళా శక్తి సంబరాలు -మహిళల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం.. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి 500 రూపాయల్లో గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు మరింతగా స్వేచ్ఛను కలిగిస్తున్నాయని చెప్పారు. ఇంటి పనులతో పాటు మహిళలు స్వయం ఉపాధికి తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ కొత్త యూనిట్లను స్థాపిస్తూ మోడల్‌గా మారుతున్నారని వివరించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, గ్రామీణ స్థాయిలోనూ మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని తెలిపారు. ఇంటికి యజమానిగా మారుతున్న మహిళలు ప్రభుత్వ సహకారంతో స్వయం సమృద్ధికి పురోగమిస్తున్నారని కలెక్టర్ అన్నారు. అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా19.18 కోట్లు, వడ్డీ లేని రుణాలు 3341 సంఘాలకు 3.26 కోట్లు మరియు రుణబీమా ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, పినపాక తాసిల్దారు నరేష్,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణంలో అన్ని వార్డులను అభివృద్ధి చేస్తాం

### బిటి రోడ్డు నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి టౌన్ జూలై 18 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని ప్రతి వార్డులోని గల్లి గల్లిని సిసి రోడ్లు మరియు మురికి కాలువలతో ఆధునికరిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని దేవుడి కోటా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం మరియు శంకర్ గంజ్ జెండా చౌరస్తా వరకు టియుఎఫ్ఐడిసి నిధులు 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బిటి రోడ్ల నాణ్యత పనులను మున్సిపల్ అధికారులతో పరిశీలించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డు ప్రతి గల్లీ గల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అందుకు పెద్దపల్లి పట్టణ ప్రజల సహకారం అవసరమని ఇప్పటికీ జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరించినటువంటి పెద్దపల్లి పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తామని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్ వినయ్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ వార్డ్ ఆఫీసర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ నెల్సన్ మండేలా జయంతి వేడుకలు...

### – ప్రపంచ శాంతి సేవకునికి ఘన నివాళులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నెల్సన్ మండేలా నూట ఏడవ జయంతి వేడుకలు స్థానిక అడ్డగుంట్ట పల్లి, గోదావరిఖని లోని శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా జరిగాయి. ముందుగా ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్, పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్లు – జ్యోతి లు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, విద్యార్థులతో పాటు వారు ఒక్క నిమిషం పాటు మౌనం వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ మాట్లాడినారు. దక్షిణ ఆఫ్రికా దేశంలో ఎన్నో ఏండ్లు వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి ఆ దేశానికి స్వేచ్ఛ తెచ్చిన మహనీయులు నెల్సన్ మండేలా అని ఆయన తెలిపారు. మన మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని స్ఫూర్తి గా తీసుకొని ప్రపంచ శాంతి కోసం కృషి చేసిన శాంతి సేవకుడని దాసరి. స్వప్న మహేష్ మండేలా సేవలను కొనియాడినారు. నెల్సన్ మండేలా సేవలకు మన దేశ ప్రతిష్టత్మాకమైన భారత రత్న, అంతర్జాతీయ నోబెల్ ప్రైజ్ పురస్కారం పొందరని గుర్తు చేసారు. ప్రతి ఒక్క విద్యార్థి మహనీయులను ఆదర్శముగా తీసుకొని దేశానికి, ప్రపంచానికి సేవ చేయాలని కోరారు. ప్రపంచ శాంతి కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాలలో ని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎం.బీ.బీ.ఎస్ ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎంబీబీఎస్ విద్యార్థ కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి అర్జీ 1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ తెలిపారు. సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ లో ఎంబీబీఎస్ విద్యార్థ కోర్సులు సింగరేణి ఉద్యోగస్తుల కోటాలో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఎంబీబీఎస్ రామగుండం కాలేజీలో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ కాలేజ్ కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్, వరంగల్ తెలంగాణ స్టేట్ కిందకు వస్తుందని సింగరేణి అధికారులు, ఉద్యోగుల పిల్లలు ఎంబీబీఎస్ (మెడికల్) విద్యార్థ కోర్సులో చేరుటకు దరఖాస్తులు కోరడమైనదని ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ధరఖాస్తు చేసుకునే యువతీ యువకులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీచే నిర్వహించిన నీట్ లో ఉత్తీర్ణులై ఉత్తీర్ణులై ఉండాలని, నీట్ పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా వారికి స్కాన్సర్షిప్ కల్పించడం జరుగుతుందని, స్కాన్సర్షిప్ కేవలం సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లలకు మాత్రమేనని, ఉద్యోగస్తుల సౌకర్యార్థం ఈమెడికల్ సీట్ కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు వారి సంబంధిత మైన్స్, డిపార్ట్మెంటులలోని వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ నందు ఈనెల 23 వ తేదీ లోపు సంప్రదించి దరఖాస్తు పెట్టుకోవాలని, ఇట్టి ధరఖాస్తులు గనుల నుండి జియం కార్యాలయం లోని పర్సనల్ డిపార్ట్ మెంట్ కు పంపించాలని తెలియజేశారు

## రామగుండం మండల విద్యాధికారికి సన్మానం



**జ్యోతినగర్ ఎన్ టి పి సి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మండల విద్యాధికారి ఎఫ్ ఆర్ ఎస్ మానిటరింగ్లో భాగంగా శుక్రవారం ఎన్ టి పి సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. రామగుండం మండలనికి విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన జింక మల్లేష్ ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయరాజు ఉపాధ్యాయ బృందం వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంఈఓ పాఠశాల రికార్డులను పరిశీలించారు. మంచి ఫలితాలు రాబట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు.

## విద్యా వైద్యం ఉపాధి కల్పనలో రామగుండం నగరం అగ్రగామిగా నిలిచేలా కృషి చేస్తా.... ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో రామగుండం నగరం అగ్రగామిగా నిలిచేలా అభివృద్ధి చేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సప్తగిరి కాలనీలో మహాత్మ జ్యోతి బా పూలే పాఠశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ%ీ% కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలో స్వచ్ఛదనం, పచ్చదనంతో పాటు విశాలమైన రహదారులతో సుందరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది రామగుండం నగరంలో మునిసిపల్ తో పాటు ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి, ఎన్ టి పి సి సహకారంతో సుమారు పది లక్షల మొక్కలు నాటి అదని తలపించేలా పెంచి పోషించాలని లక్ష్య%ీ%గా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి చంటి బిడ్డల్లాగా సాకాలని అన్నారు.గతంలో చెప్పినట్లుగా సప్తగిరి కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కోరిన వె%ీ%టనే స్థానికులు,విద్యార్థుల సౌకర్యార్థం వారం రోజుల్లోనే రోడ్డు వేయించామని అన్నారు. సప్తగిరి కాలనీలో భవిష్యత్తులో వరద ముప్పు ఉండకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) %ఉ%కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ మాట్లాడుతూ ఈ ఏడాది రామగుండం నగర పాలక సంస్థ తరపున వన మహోత్సవ%ీ% కార్యక్రమంలో భాగంగా 4,80,700 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఇందులో 1,92,000 మొక్కలు ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు కోరిన మొక్కలను ఉచితంగా అందజేస్తామని అన్నారు.

అనంతరం కృష్ణా నగర్, ఎన్ టి పి సి లో రూ. 2. 00 కోట్ల సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎం ఎల్ ఏ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కృష్ణా నగర్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ 2 .00 కోట్లతో కృష్ణా నగర్ కు కూడా ఉపయోగపడే శాలపల్లి రోడ్డు పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుత రెండు కోట్లతో కృష్ణా నగర్ లోనే అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు.మరో మూడు కోట్లతో కృష్ణా నగర్ లోనే డ్రైనేజ్ నిర్మాణ పనులు కూడా చేపట్టనున్నామని వెల్లడించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నగరానికి అనేక ప్రాజెక్టులు మంజూరు చేయించామని అన్నారు.కోట్లది రూపాయలతో శాత వాహన యూనివర్సిటీ పి జి కళాశాల భవనాలు ,నర్సింగ్, వైద్య కళాశాల భవనాలు నిర్మాణమవుతున్నాయని అన్నారు. యాభయ్ ఐదు వేల కోట్ల అంచనా వ్యయంతో 3%ఇ%800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రంతో పాటు మరో రూ 3500 కోట్ల అంచనా వ్యయంతో మేడిపల్లి లింగాపూర్ ఓ సి పి లో హైడల్ విద్యుత్ ప్రాజెక్ట్ మంజూరయ్యాయని అన్నారు.కొత్తగా సుమారు 70 వేలమందికి స్థానికంగా ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ షాబాజ్ ,ఎ ఇ తేజస్విని , సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , మెప్మా టి ఎం సి మౌనిక మహత్మా జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్ రజని , తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా , బాలరాజ్ కుమార్ , నాయకులు పాతపల్లి ఎల్లయ్య,వెంగళపు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసిస కృష్ణ నగర్లో రెండు కోట్లతో రోడ్ల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

### ..... అన్ని డివిజన్ల పరిధిలో చివరి గల్లి వరకు రోడ్లు ...... ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ పరిధిలో రోడ్లు విద్య వైద్య రంగాల తో పాటు స్థానికులకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టి అద్భుతంగా ముందుకు తీసుకు వెళు తున్నామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు, శుక్రవారం ఎన్టీపీసీ 4 వ డివిజన్ పరిధి కృష్ణానగర్ కాలనీ లో 2 కోట్ల రూపాయల తో చేపట్టిన రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కా సింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ల సహకారంతో రామగుండం నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తీసుకోవచ్చు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి జరిపిస్తున్నామని అన్నారు, గత ప్రభుత్వం ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశ మూడు విద్యుత్ యూనిట్లు ఏర్పాటుకు నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి రామగుండంలో మూడు యూనిట్ల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చు కుందని అన్నారు, అదే విధంగా రామగుండం బి థర్మల్ కేంద్రం వద్ద 800 మెగావాట్ల యూనిట్, మేడిపల్లి ఓసిపి బొగ్గు గని వద్ద 500 మెగావాట్ల నీటి ఆధారిత విద్యుత్ కేంద్రం సింగరేణి ఏర్పాటు చేస్తుందని అన్నారు, కొత్త ప్రాజెక్టులతో ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు, అదేవిధంగా రామగుండం ను మెడికల్ హబ్ గా మారుస్తున్నామని మెడికల్ కాలేజ్ తో పాటు నర్సింగ్,పారామెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశామని అన్నారు, అంతేకాక 15 కోట్ల రూపాయలతో గుండె జబ్బు లాంటి అత్యవసర చికిత్సలను స్థానికంగానే జరిగే విధంగా ఆసుపత్రిలో సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు, వీటితోపాటు విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో చివరి గల్లి వరకు రోడ్ల నిర్మాణం జరిపి కాలనీ ప్రజలకు సౌకర్యం కల్పిస్తామని అన్నారు, గత 50 సంవత్సరాల నుండి ఎవరు పట్టించుకోని ఎఫ్ సి ఐ రోడ్డు ను సెంట్రల్ లైటింగ్ తో రోడ్డు నిర్మాణం జరిపి అందుబాటులోకి తెచ్చామని అన్నారు, ఈ రోడ్డు ఆధ్వానంగా ఉండి అనేక ప్రమాదాలు జరిగాయని అన్నారు, అదేవిధంగా కాజిపల్లి గ్రామాన్ని అన్ని పార్టీల నాయకులు రాజకీయంగా వాడుకున్నారు తప్ప గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరపలేదని తన హయాంలో రోడ్లు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశామని అన్నారు, వీటితోపాటు కృష్ణానగర్ కాలనీ మేడిపల్లి రోడ్డు శాలపల్లి ప్రగతి నగర్ లక్ష్మీపురం లాంటి అనేక కాలనీలలో అభివృద్ధి పనులు జరిపామని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ రామన్ ఎన్టిపిసి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆసిఫ్ పాషా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి బొంతల రాజేష్, భరత్ గౌడ్ పాత పెళ్లి ఎల్లయ్య మడిపల్లి మల్లేష్ కాలనీ కవిత వెంకటరెడ్డి, ముచ్చ కుర్తి రమేష్, అబ్బాస్ ఇలియాస్ బేగం సరిత మహేష్ రెడ్డి ఒల్లాల సురేష్, మంగీలాల్ భాగ్య శంకరమ్మ తో పాటు పలువురు పాల్గొన్నారు



## శాతవాహన యూనివర్సిటీకి రూ.86.5 లక్షలతో కాంపౌండ్ వాల్ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నియోజకవర్గం గోదావరిఖనిలో శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో రూ.86.5 లక్షల నిధులతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్కు శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమర్థ నేతృత్వంలో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు.రైతులకు రుణమాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంట్, ఉచిత ఆర్టీసీ బస్సు, వైద్యానికి రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, వడ్ల కొనుగోలుకు బోనస్ వంటి పలు సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేయడం జరుగుతోందన్నారు.గత ప్రభుత్వం కాలంలో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 26 నుండి ఇండియన్ గ్యాస్ మాండేటరీ ఇన్స్పెక్షన్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎల్పిజి కస్టమర్లు మెకానిక్ లకు సహకరించాలి.ప్రమాదాల నివారణ కోసమే సర్వే కేవైసీ,ఓటీపీ సర్వే వారికి చెప్పి సహకరించాలని ఎన్ టి పి సిశ్రీమయి ఇండేన్ గ్యాస్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, నాచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఐఓసీఎల్ ఎల్ పి జి ఇండేన్ గ్యాస్ కస్టమర్లను గ్యాస్ వాడుతున్న వినియోగంపై సర్వే చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్టిపిసి శ్రీ మయి గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.జూలై 26 నుండి రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఇండేన్ ఎల్పిజి గ్యాస్ సిలిండర్ వినియోగ దారులు సిలిండర్ వాడుతున్న విధానాన్ని ఐఓసీఎల్ మెకానికల్ టెక్నీషియన్స్ ఇంటింటా సర్వే జరుపుతున్నారని,ఈ సర్వేకు ఎల్పిజి గ్యాస్ కస్టమర్లు సర్వే బృందానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారికి,రామగుండంమున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లకు వారు వినతిపత్రం అందజేశారు. ఇండేన్ సంస్థ నుండి శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన మెకానిక్ టెక్నీషియన్ ఇంటింటా గ్యాస్ కస్టమర్ల పరిశీలన కోసం వస్తారని వారికి ఆధార్ ఈ కేవైసీ,ఓటీపీ నెంబర్ చెప్పాలని ఇంటి సర్వేకు వచ్చిన బృందం 236రూపాయలు జీఎస్టీ తో కలిపి రసీదు ఇస్తారని దాన్ని జాగ్రత్తగా ఉంచుకోవాలని మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఇంట్లో గ్యాస్ స్టవ్ వెంటిలేషన్ లో ఉందా గ్యాస్ పైప్ సరిగా ఉందా లీకేజీలు ఉన్నాయా సిలిండర్ టాప్ లో సీటరుగా పెట్టారా లేదా అనే విషయాలను పరిశీలిస్తారని తెలిపారు.గ్యాస్ అయిపోయే సమయంలో వేడి నీటిలో కింద పెట్టకూడదని,వంట చేసే సమయంలో సిలిండర్ పై బరువు వస్తువులు పెట్టడని కిచెన్ లో పూజ గదిలో దీపాలు వెలిగించి ఉంచడం ప్రమాదానికి దారి తీస్తుందని,రిఫ్రిజిరేటర్ కూడా గ్యాస్ వంట గదిలో ఉంచకూడదని,కిరోసిన్,పెట్రోల్, మండే వస్తువులు కిచెన్లో ఉంచరాదని సర్వే బృందం కస్టమర్లకు వివరిస్తూ అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు. గ్యాస్ పైప్ ఐదు సంవత్సరాలకు ఒకసారి మార్చుకోవాలని చిన్నచిన్న రంధ్రాలు పడి పైపు కట్ అయి ఉంటే లీకేజీలు అవుతాయని దీనివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కస్టమర్ల భద్రత,రక్షణ కోసమే ఈ సర్వే జరుగుతుందని తెలిపారు. ఐ ఎస్ ఐ గ్యాస్ స్టవ్, పైపు డ్యామేజ్ చెకింగ్ స్టవ్ కాల పరిమితి దాటితే మార్చడం లీకేజీ సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 19 0 6 కాల్ చేయాలని తెలిపారు. మాండేటర్ సర్వే కోసం వచ్చే బృందానికి గ్యాస్ కస్టమర్లు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అప్పుల బాధతో రైతు మృతి



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 18(అక్షరం న్యూస్)**

అప్పుల బాధతో పురుగుల మందు తాగిమృతి చెందిన సంఘటన గంగారం మండలం దుబ్బగూడెంలో చోటు చేసుకుంది గంగారం ఎస్ ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మోటాపోతుల సతీష్ 40 తండ్రి నారాయణగత రెండు సంవత్సరాలు నుండి పంటలు సరిగా పండక,ఆర్థిక భారం ఏర్పడి అప్పులు తెచ్చి ఆటో కొనుక్కొని కుటుంబాన్ని వెళ్లదీసేవాడు ఆటోలు సరిగా నడవక ,పంటలు పండకపోవడం ఫైనాన్స్ ఇబ్బందులతో ఆర్థిక భారంతో ఇల్లు గడవడం కష్టంగా మారింది దీనితో గత కొన్ని రోజుల నుండి మానసికంగా కుంగి పోతూ ఈసారైనా పంటలు బాగా పండి ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయని,అనుకున్న సతీష్,ఈ సారి కూడా వర్షాలు పడకపోవడంతో చెను ఎండిపోతున్నది అని మనస్తాపనికి గురై పంట చెను దగ్గరే బాధపడుతూ గడ్డి మందు సేవించిడు స్థానికులు గమనించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించిగాచికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు మృతుడికి భార్య సంధ్య,కుమారుడు,శ్రీనాద్, కూతురు,శ్రీహరిక ఉన్నారు సతీష్ మృతి తో దుబ్బగూడెం లో విషాదఛాయలు ఆములుకున్నాయ్

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ క్లాసులు



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 18(అక్షరం న్యూస్ ):**

–కల్వల మోడల్ జూనియర్ కళాశాల యందు ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో గవర్నమెంట్ కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ తెలిపారు.శుక్రవారం నుంచి గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు నీట్ జేఈఈ క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ఫిజిక్స్ వాళ్ళ ఖాన్ అకాడమీ ఆన్లైన్లో ఫ్రీ కోచింగ్ తరగతులు ప్రారంభమైనట్లు ఆయన వివరించారు బైపిసి విద్యార్థులకు నీటికి సంబంధించిన తరగతులు ఎంపీసీ విద్యార్థులకు జేఈఈ సంబంధించిన తరగతులు ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ తరగతులు ఆన్లైన్లో ప్రారంభం అయినట్లు తెలిపారు.మోడల్ కాలేజీలో రెగ్యులర్గా జరిగే తరగతులతో పాటు ఫ్రీ ఆన్లైన్ తరగతులు ప్రతిరోజు ఇంటర్ బోర్డు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్ ,శ్రీదేవి,దుర్గాప్రసాద్,యాకయ్య ,కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండం మండల సర్వేయర్ల ఎంపిక కోసం శిక్షణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మండల సర్వేర్ల నియమాపకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రామగుండం మండలంలో స్థానిక అధికారులు శిక్షణ ఇస్తున్నారు. శుక్రవారం రామగుండం మండలం పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల భూముల వద్దకు వెళ్లి స్థానిక రెవిన్యూ అధికారులు కొత్తగా నియమితులయ్యే సర్వేర్లకు భూమి కొలతల పట్ల శిక్షణ అందజేశారు. శిక్షణ అనంతరం ఎంపికైన మండల సర్వేలను జిల్లా పరిధిలోని పలు మండలాల్లో నియమిస్తారని స్థానిక విలువని అధికారులు తెలిపారు

## ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో విలువైన సామాగ్రి పట్టివేత

### –ఎస్సై టి.ఉదయ్కిరణ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం%-%తెలంగాణ ప్రాజెక్టులో చోరికి గురైన విలువైన సామాగ్రిని చాక చక్యంగా పట్టుకున్నట్లు ఎన్ టి పి సి ఎస్సై టి.ఉదయ్కిరణ్ తెలిపారు. గురువారం ఎన్టీపీసీ సంస్థకు చెందిన వస్తువులు చోరీకి గురయ్యాయని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు హెచ్ఆర్ ఏజీఎం బిజయ్కుమార్ సిగ్దర్తో పాటు పలువురు అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై తన సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మేడిపల్లి సెంటర్ సమీపంలోని ఓ దుకాణంలో సామాగ్రి ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఎన్టీపీసీ సామాగ్రి విలువ రెండు లక్షల ఎనభై వేలు ఉంటుందని అన్నారు. సామాగ్రిని(క్రషర్ హ్యామర్స్) చోరీ చేసిన హర్యానాకు చెందిన వకీల్, ఎన్టీపీసీ రామగుండం ప్రాంతానికి చెందిన అనిల్ను అదుపులోకి తీసుకోవడంతో పాటు ట్రాక్టర్, జేసీబీని సైతం స్టేషన్కు తరలించారు. కేసు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే మా లక్ష్యం..

### గ్రామాల అభివృద్ధికి పకడ్బంది చర్యలు..
### గత పాలకులు పేద ప్రజలను నట్టేట ముంచారు..
### నూతన రేషన్ కార్డుల మంజూరు ద్వారా పేద ప్రజలు ఆనందపడుతున్నారు..
### పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు




**పెద్దపల్లి రూరల్ జూలై 18 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి మరియు కనగర్తి గ్రామాల్లో శుక్రవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి స్థానిక నాయకులతో కలిసి ముగ్గులు పోసి భూమి పూజ చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..

ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అన్నారు. సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అందులో భాగంగా నేడు కాపులపల్లి, కనగర్తి గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు మరియు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత మనదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నీరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు. సంవత్సర నర కాలం పూర్తయిందని ఇంకా మూడున్నర సంవత్సరాల కాలం మిగిలి ఉందని ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా అమలు పరుస్తున్నామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీడీఓ, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి మరియు సంక్షేమం..పట్టణంలో అన్ని వార్డులను ఆదునికరిస్తాం..ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..పెద్దపల్లి పట్టణంలోని దేవుడి కోటా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం మరియు శంకర్ గంజ్ జెండా చౌరస్తా వరకు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బిటి రోడ్ల పనులను శుక్రవారం సాయంత్రం మున్సిపల్ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు...ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు గారు మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణంలోని ప్రతి వార్డు ప్రతి గల్లీ గల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అందుకు పెద్దపల్లి పట్టణ ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఇప్పటికీ జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరించినటువంటి పెద్దపల్లి పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారి సహకారంతో మరి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండల ఎంపిడివోగా యం మునవర్ బేగ్



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 18 (అక్షరం న్యూస్)**

గంగారం మండల నూతన ఎంపిడివో యం మునవర్ బేగ్ శుక్రవారం నియామకం అయ్యారు.ఎహబూబాబాద్ జిల్లా డోర్నకల్ యంపిఒ గా విధులు నిర్వహిస్తున్నారు ప్రమోషన్ పై గంగారం మండల ఎంపిడివో యం మునవర్ బేగ్ భాధ్యతలు చేపట్ట నున్నారు గంగారం మండలం లో ఎంపిడివో గా విధులు నిర్వహించిన బి అప్పారావు బ(దా(ది కోత్తగూడెం జిల్లా కు

## 100 గ్రాముల గంజాయి పట్టివేత

### –అదుపులో ఒకరు, మరో ఇద్దరు పరార్
### –ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్కిరణ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో 100 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై టి.ఉదయ్కిరణ్ తెలిపారు. గురువారం రాత్రి ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ ప్రాంతంలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో స్కూటీపై వెళు తున్న ఒకరిని నిలిపి వాహన సంబంధిత పత్రాలను తనిఖీ చేస్తుండగా గంజాయి కనిపించింది. దీంతో అతడితో ఉన్న వారిని పట్టుకునే లోపేన ఇద్దరు పరారయ్యారని, ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి 100 గ్రాములు ఉంటుందని, నిందితుడు రామగుండం కార్పోరేషన్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొల్లి అజయ్, పరారైన ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఒక స్కూటీతో పాటు మరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నిషేధిత గంజాయిని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

### కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



**జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్), జూలై 18:** భూగర్భ జలాలను పెంపొందించేందుకు విరివిగా ఇంకుడు గుంతలను నిర్మించ సకోవడంతో పాటు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన భాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మన జిల్లా మన- నీరు కార్యక్రమంలో భాగంగా రమునాడపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు శుక్రవారం చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో పాటు వెనోజోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ హాజరయ్యారు, పోలీసుల ఆధ్వర్యంలో నిర్మించిన ఇంకుడు గుంతను వారు పరిశీలించి పోలీసులను అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో బాగంగా వారిరువురు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించు కోవాలని, భవిష్యత్తు తరాలకు నీటి కొరత రాకుండ ఇప్పటి నుంచే జాగ్రత్త పదాల్సిన అవసరం ఉందని అన్నారు. మొక్కలను విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి. ఎస్ఐ డినరేష్ జనగామ ఫారెస్టు రెంజ్ ఆఫీసర్ కొండల్ రెడ్డి,పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శోభారాణి, బీట్ ఆఫీసర్ రమేష్ నాయక్, ఎఎస్ఐ కట్టమల్లు తదితరులు పాల్గొన్నారు






# ఆరోగ్యం- మహాభాగ్యం



## కలబందను ఇలా ఉపయోగిస్తే చాలు.. మీ అందం మరింత రెట్టింపు అవుతుంది..!

చాలా మంది ఇళ్లలో కలబందను పెంచుకుంటారు. ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అలాగే సౌందర్య సాధన ఉత్పత్తుల్లోనూ కలబందను వాడుతారు. కలబందలో ఎన్నో పోషకాలు ఉంటాయి. దీన్ని ఉపయోగించి చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. ఇది చర్మ కణాలను అభివృద్ధి చేస్తుంది. ఉన్న కణాలకు మరమ్మత్తులు చేస్తుంది. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలో ఎంతగానో సహాయం చేస్తుంది. కలబందలో సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. కనుక చర్మానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ, బి12 ఉంటాయి. అనేక మినరల్స్, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కలబందలో అధికంగా ఉంటాయి. ఇవన్నీ చర్మాన్ని సంరక్షించి ఆరోగ్యంగా ఉంచుతాయి.నేరుగా రాయవచ్చు..కలబంద గుజ్జులో సహజసిద్ధమైన హైడ్రేటింగ్ గుణాలు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల అన్ని రకాల చర్మాలకు కలబంద ఎంతగానో పనిచేస్తుంది. ముఖ్యంగా సున్నితమైన లేదా ఇర్రిటేషన్ ఉన్న, ఎండ వల్ల కందిపోయిన చర్మాన్ని తిరిగి పూర్వ రూపం వచ్చేలా చేస్తుంది. కొద్దిగా కలబంద గుజ్జును ఆకుల్లోంచి సేకరించాలి. దీన్ని మీ ముఖంపై నేరుగా అప్లై చేయాలి. మెడపై కూడా రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు వేచి ఉండాలి. లేదా రాత్రి పూట రాసి ఉదయం కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. మెడపై ఉండే నల్లదనం తగ్గుతుంది.నిమ్మరసంతో వాడితే..కలబందలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు, నీరు అధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల ఎండ కారణంగా కందిపోయిన చర్మానికి హాయి లభిస్తుంది. చర్మం త్వరగా మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో ఎరుపుదనం తగ్గిపోతుంది. ఎండ వల్ల కందిపోయిన చర్మంపై నేరుగా కలబంద గుజ్జును రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజులో 2 నుంచి 3 సార్లు చేస్తుంటే చర్మం తిరిగి పూర్వ రూపాన్ని పొందుతుంది. మొటిమలను తగ్గించడంలోనూ కలబంద బాగానే పనిచేస్తుంది. ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద రసంలో 2 నుంచి 3 చుక్కల నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని మొటిమలు లేదా మచ్చలపై రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమలు తగ్గిపోయి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది.యవ్వనంగా కనిపించాలంటే..కలబందను వాడడం వల్ల చర్మం తన సహజసిద్ధమైన సాగే గుణాన్ని అలాగే ఉండేలా చేస్తుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. కలబంద గుజ్జులో కొన్ని చుక్కల విటమిన్ ఇ ఆయిల్‌ను కలిపి ముఖానికి మాస్క్ లా వేస్తుండాలి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ముఖం కాంతివంతంగా మారుతుంది. కలబందను ఉపయోగించి ఫేస్ మాస్క్‌ను కూడా తయారు చేయవచ్చు. ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జులో కొద్దిగా పసుపు వేసి కలపాలి. ఇందులోనే 1 టేబుల్ స్పూన్ పెరుగు లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ ప్యాక్ వల్ల ముఖంపై ఉండే మృత కణాలు పోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. ఇలా కలబందను ఉపయోగించి అందాన్ని మరింత మెరుగు పరుచుకోవచ్చు.

## అరటి కాడలను తినడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా..? తెలిస్తే వెంటనే తింటారు..!



అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. అరటి పండ్లను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. అనారోగ్యం బారిన పడిన వారు శక్తి కోసం అరటి పండ్లను తింటుంటారు. అయితే కేవలం అరటి పండ్లు మాత్రమే కాదు, అరటి కాడలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. 100 గ్రాముల అరటి కాడలను తింటే సుమారుగా 16 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. కొవ్వులు, కొలెస్ట్రాల్, సోడియం అసలే ఉండవు. పిండి పదార్థాలు చాలా తక్కువగా కేవలం 2 గ్రాములు మాత్రమే ఉంటాయి. అరటి కాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. విటమిన్లు బి6, సి, బి3లతోపాటు పొటాషియం, క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల అరటి కాడలను కూడా రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీర్ణ సమస్యలకు..అరటి కాడలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అరటి కాడలు ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పొట్టలో ఏర్పడిన అసౌకర్యం తగ్గుతుంది. అరటి కాడలను తింటే అజీర్తి, అసిడిటీ, గుండెల్లో మంట వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. పైల్స్ ఉన్నవారికి ఈ కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. జీర్ణాశయంలో ఏర్పడే అల్సర్లను సైతం తగ్గిస్తాయి. అరటి కాడల్లో క్యాలరీలు చాలా స్వల్పంగా ఉంటాయి. కొవ్వు అసలే ఉండదు. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాడలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.కిడ్నీ స్టోన్లు ఉంటే..అరటి కాడ సహజసిద్ధమైన డై యురెటిక్‌గా పనిచేస్తుంది. ఇది మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. దీంతో మూత్రం ద్వారా వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. శరీరంలో అదనంగా ఉండే ద్రవాలు బయటకు విసర్జించబడతాయి. దీంతో కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం కిడ్నీల్లో స్టోన్స్ ఏర్పడకుండా చూస్తుంది. కిడ్నీ స్టోన్లు లేదా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు, మూత్రంలో మంట వస్తున్నవారు అరటి కాడలను తింటుంటే చక్కని ఫలితం ఉంటుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే ఫైబర్ వల్ల ఆహారం నెమ్మదిగా జీర్ణం అవుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి అరటి కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.గుండె ఆరోగ్యానికి..అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను మెరుగ్గా నిర్వహిస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు అరటి కాడలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. మన శరీరంలో ఉన్న కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించేందుకు కూడా అరటి కాడలు పనిచేస్తాయి. వీటిని తింటుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## ఒకరోజు ఓ గంట నిద్ర తగ్గితే దాని భర్తీకి ఎన్ని రోజులు పడుతుందో తెలుసా..!



మానసిక ఒత్తిడి కారణంగానో, పని భారం వల్లనో, విందులు వినోదాల వల్లనో కొన్ని సందర్భాల్లో మనం కంటినిండా నిద్రపోలేకపోతాం. ప్రతి మనిషి జీవితంలో ఇది సర్వసాధారణం. అయితే కేవలం ఒక గంట నిద్ర తక్కువైనా దాని ప్రభావం మన శరీరంపై పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆ ఒక్క గంట నిద్రలోటును భర్తీ చేయడానికి కనీసం నాలుగు రోజుల వరకు సమయం పట్టవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.నిద్ర అనేది కేవలం అలసటను తీర్చుకోవడానికి ఉపయోగపడే సాధనం మాత్రమే కాదని నిపుణులు అంటున్నారు. అది మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి లాంటి అనేక శారీరక, మానసిక ప్రక్రియలకు అత్యవసరమని చెబుతున్నారు. మనం నిద్రపోయినప్పుడు మెదడులో రోజువారీ పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిపోయి కొత్త సమాచారం నిక్షిప్తం అవుతుంటుందని, కేవలం ఒక గంట నిద్ర తగ్గినా ఈ ప్రక్రియలన్నీ సరిగా జరగక చిన్నపాటి 'స్లీప్ డెబ్ట్ అంటే నిద్ర బాకీ ' ఏర్పడుతుందని వివరిస్తున్నారు.ఆ నిద్ర బాకీని తీర్చడానికి మన శరీరం కేవలం ఒక రాత్రి అదనంగా నిద్రపోవడంతో సరిపోదని, మెదడు, శరీర కణాలు సాధారణ స్థితికి రావడానికి, కోల్పోయిన విశ్రాంతిని తిరిగి పొందడానికి కొన్ని రోజులు పడుతుందని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అందుకే ఒక రాత్రి గంట నిద్ర తక్కువైతే మరుసటి రోజు అలసట, ఏకాగ్రత లోపం, చికాకు లాంటి లక్షణాలను అనుభవించాల్సి వస్తుందని అంటున్నారు.

నిద్ర బాకీని తీర్చుకునేదెలా..?ఏదైనా కారణం వల్ల నిద్ర బాకీ ఏర్పడితే తర్వాత రోజుల్లో గాఢమైన నిద్రద్వారా దాన్ని తీర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గాఢ నిద్ర కోసం ప్రతిరోజు ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి నిద్రలేవడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. వారాంతాల్లో కూడా టైమ్ షెడ్యూల్‌ను తూచాతప్పకుండా పాటిస్తే నిద్రబాకీ పేరుకుపోకుండా ఉంటుందని అంటున్నారు. అదేవిధంగా మంచి నిద్ర కోసం పడకగది చీకటిగా, చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇస్తున్నారు.నిద్రకు ఉపక్రమించే ముందు ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలంటున్నారు. రోజూ మధ్యాహ్నం ఓ 20 నిమిషాలపాటు పవర్ నాప్ తీసుకోవడంవల్ల కూడా అలసట తగ్గి, రోజంతా చురుకుగా ఉండవచ్చని చెబుతున్నారు. అయితే పగలు ఎక్కువసేపు నిద్రపోవడం, సాయంత్రం వేళల్లో కునుకు తీయడం మంచిది కాదని అంటున్నారు. సాయంత్రం వేళల్లో కెఫీన్, ఆల్కహాల్ తీసుకోవడం కూడా నిద్రకు భంగం కలిగిస్తుందని చెబుతున్నారు.కాబట్టి నిద్రకు భంగం కలిగించే పనులకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు ఆరు గంటలకు తగ్గకుండా, ఎనిమిది గంటలకు మించకుండా నిద్రపోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతున్నారు.



## మార్కెట్ ఈ కాయలు ఎక్కడ కనిపించినా సరే.. విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?

మార్కెట్‌లో మీరు అనేక రకాల కూరగాయలను చూస్తుంటారు. వాటిల్లో చౌ చౌ కూడా ఒకటి. వీటినే కయోట్ స్క్వాష్ అని కూడా పిలుస్తారు. తెలుగులో సీమ వంకాయలని అంటారు. ఇవి చూసేందుకు ఒక రకమైన జామకాయలను పోలి ఉంటాయి. అయితే ఇది కూరగాయ రకానికి చెందినది. దీన్ని కూరగా చేసుకుని తింటారు. ఇందులో అనేక పోషకాలు ఉంటాయి. ఈ క్రమంలోనే సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. 1 కప్పు ఉడకబెట్టిన సీమ వంకాయలను తింటే సుమారుగా 39 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 9 గ్రాములు, ప్రోటీన్లు 2 గ్రాములు, కొవ్వు 0.5 గ్రాములు, ఫైబర్ 4 గ్రాములు లభిస్తాయి. అలాగే వీటిలో విటమిన్లు బి9, సి, కె, బి6, మాంగనీస్, కాపర్, జింక్, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, ఫాస్ఫరస్, క్యాల్షియం కూడా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.గుండె ఆరోగ్యానికి..సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ముఖ్యంగా విటమిన్ సి లభిస్తుంది. ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు కూడా వీటిల్లో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. తరచూ వీటిని తింటుంటే క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ నియంత్రణలోకి వస్తుంది. వీటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చూస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.డయాబెటిస్ ఉంటే..సీమ వంకాయల్లో పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే విషయం. వీటిని తినడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. సీమవంకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. సాధారణ జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.బరువు తగ్గేందుకు..సీమ వంకాయల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు సీమ వంకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. వీటిని తింటే గర్భిణీలకు సైతం ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ కాయల్లో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది గర్భంలో ఉన్న శిశువు ఎదుగుదలకు సహాయ పడుతుంది. కనుక గర్భిణీలు వీటిని తరచూ తినాలి. ఈ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు చాలా శక్తివంతంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# సివిల్ కార్పొరేట్ హెచ్ఓడి గా ఎస్ ఈ (సివిల్) శుభాకాంక్షలు తెలియజేసిన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నేతలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సింగరేణి/ 18 జులై /అక్షరం న్యూస్ : కొత్తగూడెం కార్పొరేటు సివిల్ విభాగానికి నూతనంగా హెచ్ ఓ డి గా బాధ్యతలు చేపట్టిన పి రాజేంద్రప్రసాద్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ సివిల్ ఎస్ ఈ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు . సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం , కంపెనీ లాభాల్లో నడిచేందుకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు శక్తినంతా ధారపోసి కష్టం చేసి పనిచేస్తుంటే వారికి ప్రతి నెల ఏడవ తేదీలో పే జీతాలు ఇవ్వల్సిన కాంట్రాక్టర్లు చెల్లించడం లేదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న మిగిలిన సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారు కోరారు.సింగరేణి కాలీ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి వై వెంకటేశ్వరరావు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ ఉపాధ్యక్షులు గూగుల్ సక్రం , సహాయ కార్యదర్శి మాతంగి రాజేష్ నాయకులు గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

## పచ్చని తెలంగాణ లక్ష్యంగా వన మహోత్సవం

- మొక్కలు నాటిన మంత్రి ధనసరి సీతక్క.
- పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు/ 18 జులై/ అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఇల్లందు మండలం రొంపేడులో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములుతో కలిసి పాల్గొన్న ఆమె మొక్కలు నాటారు. వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలని, ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు.

## పంత్ మాంచెస్టర్ టెస్ట్ ఆడతాడా?

ఫిట్‌నెస్ పై నెలకొన్న సందిగ్ధత

లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, భారత జట్టుకు మరో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వేలికి గాయం. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన బౌన్సర్ పంత్ వేలికి తగిలింది, దీని కారణంగా అతను మొత్తం మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు అతని ఫిట్‌నెస్ గురించి సందిగ్ధత నెలకొంది. టీమ్ ఇండియా సహాయక కోచ్, రయాన్ టెన్ డోషెట్ గురువారం నాడు పంత్ ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పంత్ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తాడని, అయితే అతని వికెట్ కీపింగ్ పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదని ఆయన స్పష్టం చేశారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, “రిషబ్ లార్డ్స్ టెస్ట్‌లో వేలికి గాయంతో రెండు ఇన్నింగ్స్‌లలోనూ బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు అతని వేలి గాయం కాస్త తగ్గింది. మునుపటి కంటే మెరుగ్గా ఉంది. అతను మాంచెస్టర్‌లో అందుబాటులో ఉంటాడని మేము ఆశిస్తున్నాము. బ్యాట్స్‌మెన్‌గా అతని ఆడటం దాదాపు ఖాయం, కానీ కీపింగ్ గురించి తుది నిర్ణయం త్వరలో తీసుకుంటాం.” అని అన్నారు. లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు, దీనివల్ల భారతదేశం ప్లేయింగ్ 11లో సమతుల్యత దెబ్బతింది. జట్టు నిర్వహణ ఇప్పుడు అలాంటి పరిస్థితులను మళ్లీ కోరుకోవడం లేదు. అందుకే పంత్ వికెట్ కీపింగ్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తున్నారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, “కీపింగ్ అతనే చేయాలని అనుకుంటున్నాం. మ్యాచ్ మధ్యలో జట్టు మళ్లీ కీపర్‌ను మార్చాలని మేము కోరుకోవడం లేదు. అందుకే మేము జాగ్రత్తగా ఉంటున్నాం.” అని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, రిషబ్ పంత్ తన గాయంతో ఎటువంటి ప్రాక్టీస్ చేయలేదు. వేలికి విశ్రాంతి ఇవ్వడం మంచిదని భావించాడు.

# మండలంలో సిపిఐ కి తిరుగులేదు





- గ్రామ గ్రామాన సిపిఐ జెండా ఎగరాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / లక్ష్మీదేవిపల్లి/ 18 జూలై/ అక్షరం న్యూస్:

లక్ష్మీదేవిపల్లి మండలం లోని హమాలీ కాలనీ నందు సిపిఐ మండల 4వ మహాసభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ పార్టీ పురుడు పోసుకున్న గడ్డ లక్ష్మీదేవిపల్లి మండలం అన్నారు. మండలంలో పలు ప్రాంతాల అభివృద్ధికి సిపిఐ పార్టీ నాటి నుండి నేటి వరకు అనేక రకాల పోరాటాలను నిర్వహించి ప్రజల శ్రేయస్సే పరమావధిగా భావించి సమస్యల పరిష్కారం దిశగా పని చేసిందని తెలిపారు. మండలంలో పోడు భూములు, అంబసత్రం భూముల సమస్యల పరిష్కారానికి సైతం భారత కమ్యూనిస్టు పార్టీ ముందుండి ప్రజల పక్షాన నిలబడిందని గుర్తు చేశారు. మండలంలో పలు ప్రాంతాలను సిపిఐ పార్టీ నిర్మించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బాటలు వేసిందని తెలిపారు. మండలంలో ఎటువంటి ఎన్నికలనైనా జయించగలిగే పటిష్టమైన నాయకత్వాన్ని కలిగి ఉందన్నారు. ఈ ప్రాంతం పూర్తి ఏజెన్సీ ప్రాంతమై ఉన్న ఇక్కడి ప్రజల అభివృద్ధికి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజాసేవే ముఖ్యమని భావించే నాయకత్వాన్ని కలిగి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా హమాలి సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్ర, సలిగంటి శ్రీనివాస్, వెంకట నరసయ్య, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, గోవిందు,లింగయ్య, రవి, ఉపేందర్, కృష్ణ, రాజు, పూర్ణచందర్ రావు, రాంప్రసాద్, మాధవ్ రావు, కరిష రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, మంద నిర్మల, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 18 జూలై /అక్షరం న్యూస్ : జిల్లాలో నిర్వహించిన ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 నుండి జూలై 17, వరకు నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపుల్లో మొత్తం 6,159 మంది తమ ఆధార్ నమోదు, సవరణలు వంటి సేవలను పొందారని తెలిపారు. ఇందులో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన క్యాంప్‌లో అత్యధికంగా 3,772 మంది, భద్రాచలం క్యాంప్‌లో 801 మంది, ఇల్లందులో 714 మంది, మణుగూరులో 525 మంది, దమ్మపేటలో 347 మంది పాల్గొన్నారు. అన్ని క్యాంపులకు కలిపి మొత్తం 3,500 ఫిర్యాదులు స్వీకరించబడి పరిష్కారానికి చర్యలు చేపట్టబడ్డాయి అన్నరు. ప్రజలు ఇంకా ఆధార్ సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయాలి అంటే తమ మండలాల్లోని ఆధార్ సేవా కేంద్రాలను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచిస్తున్నారు. ప్రస్తుతం దుమ్ముగూడెం, చర్ల, గుండాల, దమ్మపేట, మణుగూరు, భద్రాచలం, ఇల్లందు, టేకులపల్లి, ముల్కలపల్లి, అన్నపూరెడ్డిపల్లి, అశ్వాపురం పినపాక, కరకగూడెం, కొత్తగూడెం, పాల్వంచ , సుజాత్‌నగర్, చంద్రుగొండ, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి వంటి మండలాల్లో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవలు పంచాయతీ కార్యాలయాలు, ఎంపీటీవో కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు మరియు స్కూల్ ఆధార్ టీంలు ద్వారా లభిస్తున్నాయి. కొన్ని మండలాల్లో త్వరలో ఆధార్ సేవలు ప్రారంభమవుతాయనీ అధికారులు తెలిపారు.స్కూల్ ఆధార్ టీమ్‌కు సంబంధించి ఏవైనా వివరాలు కావాలంటే జిల్లా మేనేజర్ వంశీ (ఫోన్ నంబర్: 7331115024)ను సంప్రదించవచ్చు. ప్రజలకు విజ్ఞప్తి ఏమిటంటే %-% మీ ఆధార్ మీ హక్కు. అందుచేత అవసరమైన అప్డేట్లు తప్పనిసరిగా చేయించుకోవాలి అని ఆధార్ సేవలపై ఫిర్యాదులు, సలహాల కోసం( యు ఐ డి ఏ ఐ ) హెల్ప్‌లైన్ నంబర్ 1947 లేదా ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ను కలెక్టరేట్‌లో సంప్రదించవచ్చు అని కలెక్టర్ తెలిపారు .

# మాడవీధుల విస్తరణ పనులు వేగవంతం చేయాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 18 జూలై /అక్షరం న్యూస్ :

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న మాడవీధుల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాచల పర్యటనలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల అభివృద్ధి ప్రణాళిక, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, భద్రాచల రామాలయం రాష్ట్రానికి ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యమున్న స్థలం. ఇక్కడికి వేలాదిగా భక్తులు వస్తారు. వారి కోసం చేపడుతున్న మాడవీధుల విస్తరణను ఏ మాత్రం ఆలస్యం చేయకూడదు. పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలి అని అన్నారు. మాడవీధుల విస్తరణలో భాగంగా పరిహారం ఇచ్చిన ఇండ్లను తక్షణమే తొలగించాలని, ప్రజలతో సంప్రదించి శాంతియుతంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీనితో పాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ ప్రణాళిక భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు మార్గదర్శకంగా ఉండేలా రూపొందించాలన్నారు.మంత్రి పర్యటనలో జిల్లా అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల ఇంజినీర్లు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులు రాజకీయంగా, విద్యా, వ్యాపార రంగంలో ఎదగాలి

**ఎమ్మెల్యే గంగుల కమలాకర్**





చొప్పదండి/ కరీంనగర్,జులై 18 (అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సంఖ్యాపరంగా మున్నూరు కాపు జనాబా లెక్కలలో స్పష్టత లేదని, అన్ని రంగాల్లోనూ మున్నూరు కాపు కులస్తులు వెనుకబడిపోయారని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో శుక్రవారం మున్నూరు కాపు జిల్లా కమిటి ఆద్వర్యంలో గ్రామ, పట్టణ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ గ్రామాల వారిగా మున్నూరు కులస్తుల లెక్కలను తామే తీసి బహిర్గతం చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తుల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాదింపు చర్యలతో ఎసిబి దాడులు చేపడుతున్నారన్నారు. జైల్లో పెడుతున్నారని అన్నారు. మున్నూరు కాపులు వెనుకబడిన కులానికి చెందినవారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు కులుస్థులు రాజకీయంగా మరింత ముందుకు దూసుకుపోవాలని రాజకీయాలను ప్రక్షాళన చేసే స్థాయికి ఎదుగాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం మున్నూరు కాపు కులగనన చే పట్టాలి, మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలని, మున్నూరు కాపు అధికారులపై దాడులు ఆపాలని, కాచిగూడ పరిధిలో ఉన్న మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహాన్ని ప్రభుత్వ అదీనం నుండి తీసివేసి ట్రస్ట్ కు అప్పగించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జెన్ వెంకట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గంగుల సుధాకర్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధా కిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్ పురుమళ్ళ శ్రీనివాస్ బొమ్మ రాత్రి రాజేశం జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నియోజవర్గ కోఆర్డినేటర్ మడ్లపల్లి శ్రీనివాస్ గంప వెంకన్న పొనుగంటి మల్లయ్య గాజుల వెంకటేశ్వర్లు నియోజకవర్గ ఇన్చార్జులు ముప్పిడి సునీల్ సత్తినేని శ్రీనివాస్ బొల్లం లింగమూర్తి దామెరకొండ సంతోష్ బండి దీపక్ ప్రశాంత్ మున్నూరు కాపు ఎంపీటీసీల అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ అడ్వకేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ నాయకులు గ్రామ మండల పట్టణ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు








**కరీంనగర్ /చిగురుమామిడి/ జులై 18 (అక్షరం న్యూస్)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో గొప్పదైన ఆషాడ మాస బోనాల సందర్భంగా చిగురు మామిడి మండలం లోని ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠ శాలలో శుక్రవారం బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు,అమ్మవారి తొమ్మిది అవతారాలలో(బాల త్రిపుర సుందరి. గాయత్రీ దేవి. అన్నపూర్ణ దేవి. కాత్యాయని దేవి. లలితా దేవి. శ్రీ లక్ష్మీదేవి. సరస్వతి దేవి. మహిషాసుర మర్దిని దేవి. రాజరాజేశ్వరి దేవి) అవతారాలలో ఆడుతూ పాడుతూ ప్రేక్షకులను అలరించారు. బోనాలు ఎత్తుకొని చేతిలో వేప కొమ్మలు పట్టుకుని పిల్లలు చేసిన నృత్యాలు ప్రేక్షకులను అబ్బురపరి చాయి. అబ్బాయిలు పోతరాజుల వేషధారణలో ఆడుతూ పాడుతూ ప్రేక్షకులను అలరించారు. కాళ్లకు గజ్జలు కట్టి. చేతిలో వీరగోల పట్టుకొని డీజే పాటలకు డాన్సులు చేస్తూ ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ బోనాలు తెలంగాణ రాష్ట్ర పండుగ అని ఈ పండుగను ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో రాష్ట్రమంతటా ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగా ఈరోజు మన పాఠశాలలో కూడా నిర్వహించడం జరిగింది. పాడిపంట లు సమృద్ధిగా పండాలని. గొడ్డు గోదా. పిల్ల జెల్లా చల్లగా ఉండాలని పిల్లలందరికీ చక్కటి విజ్ఞానాన్ని అందించాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయులు మంజుల. సంధ్య. శైలజ. సమత. సన అఫ్రీన్. సుస్మిత జరీనా బేగం. చాందిని మాలిక్. సావిత్రి మాలిక్. జ్యోతి ప్రవకులు. ఎలిజబెత్. టర్సీల. దీప్తి. మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రామయణంలో సీతగా సాయిపల్లవి

**గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్నందునే ఎంపిక**

భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు- వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె-క్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, -టె-క్నికల్ టీ-మ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీ-వల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది.

# గ్రామీణ నేపథ్యంతో వచ్చిన...కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ




అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు. రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది. అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ నడుస్తుంది. గ్రామాల్లోని సామాజిక, రాజకీయ స్థితిగతులు, విశ్వాసాల్ని ప్రతిబింబిస్తూ సాగే కథ ఇది. వ్యంగ్యం, సామాజిక వ్యాఖ్యానం ఇందులో కీలకం. గ్రామీణ నేపథ్యం, అక్కడ అమాయకత్వం నింపుకొన్న పాత్రలు, అవి పండించే స్వచ్ఛమైన హాస్యం, డ్రామా చాలావరకూ సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. దేవుడంటే నిజమో, అబద్ధమో కాదు... నమ్మకం అని చెప్పిన తీరు, సృష్టించడమే కాదు, నాశనం చేయడం కూడా కష్టమే అని అని చెప్పిన వైనం ఆలోచింపజేస్తుంది. చాలావరకూ నిజాయతీగా చేసిన ఓ మంచి ప్రయత్నం అనిపిస్తుందీ సినిమా. అయితే చెప్పాలనుకున్న విషయాన్ని గాఢంగా, లోతుగా చెప్పడంలోనే తడబాటు కనిపించింది. అటు హాస్యానికి, ఇటు- సామాజికాంశాలకు సమన్యాయం చేయలేకపోయింది. ప్రథమార్ధం అంతా ఊరినీ, అందులోని పాత్రల్ని పరిచయం చేస్తూ సరదాసరదాగా సాగుతుంది. గడ్డివాము దగ్గర వ్యవహారం, విరామానికి ముందు సన్నివేశాలతో కథలో చోటు-చేసు కునే మలుపులు సినిమాని ఆసక్తికరంగా మార్చేస్తాయి. ద్వితీయార్ధం లో తాత్వికత ఎక్కువగా కనిపిస్తుంది. హాస్యం పాళ్లు తగ్గడం, కథ ఓ థ్రిల్లర్‌గా మలుపు తిరగడం, అవి వాస్తవికతకి దగ్గరగా లేకపోవ డంతో సినిమా గాడి తప్పినట్టుగా అనిపిస్తుంది. అప్పన్నని దేవుడిగా మార్చే సన్నివేశాలు, నమ్మకాన్ని నాశనం చేయాలని కథానాయకుడు చేసే ప్రయత్నాలు, అవి బెడిసికొట్టే వైనం సినిమాటిక్‌గా అనిపిస్తాయి. ప్రేక్షకుడి కాలక్షేపానికి మాత్రం లోటులేదు.

# మాంచెస్టర్ టెస్ట్ నుంచి పంత్‌ను తప్పించండి

**మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు**



భారత్ ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు ముందు భారత వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ గాయంపై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశారు. పంత్ లార్డ్స్ టెస్ట్ సందర్భంగా వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు వేలికి గాయమైంది. ఈ గాయంతోనే అతను రెండు ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసినప్పటికీ, కీపింగ్ బాధ్యతలను ధ్రువ్ జురెల్ నిర్వర్తించాడు. ఈ నేపథ్యంలో, మాంచెస్టర్ టెస్ట్‌లో పంత్‌ను ప్రత్యేక బ్యాట్స్‌మెన్‌గా ఆడించాలా వద్దా అనే విషయంపై చర్చ జరుగుతోంది. ఈ విషయంపై రవిశాస్త్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "పంత్ కీపింగ్ చేయలేకపోతే, అతను ప్రత్యేక బ్యాట్స్‌మెన్‌గా ఆడకూడదు. ఎందుకంటే అతను ఫీల్డింగ్ చేయాల్సి వస్తుంది. ఒకవేళ అతను ఫీల్డింగ్ చేస్తే, అది గాయాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది" అని శాస్త్రి ఐసీసీ రివ్యూలో పేర్కొన్నారు. "కీపింగ్ గ్లవ్స్‌తో కొంత రక్షణ ఉంటుంది. కానీ గ్లవ్స్ లేకుండా, గాయమైన వేలికి బంతి తగిలితే అది మరింత హానికరం అవుతుంది. అది గాయాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది" అని అన్నారు. గాయం తీవ్రతను అంచనా వేయడం ముఖ్యం అని శాస్త్రి నొక్కి చెప్పారు.

## నిమిష ప్రియ కేసులో యెమెన్‌కు వెళతాం

- అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర
- కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన

న్యూఢిల్లీ,జూలై18(అక్షరం న్యూస్)

యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది అత్యంత సున్నితమైన వ్యవహారమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. తమవంతుగా ఉరిశిక్షను తప్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటు-న్నట్లు- తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలు చేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. మరణించిన వ్యక్తి సోదరుడు ఈ విషయంలో శిక్ష అమలు కావాలని గట్టిగా కోరుకుంటున్నాడు. బ్లడ్‌మనీని అంగీకరించబోమని ఖరాఖండిగా చెప్పాడు. దీంతో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

## కౌలు రైతులపై వివక్ష

### హక్కుల కోసం రైతుల ఆందోళన

హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్)

వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16 లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20 లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికాదని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్‌ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

## జీన్స్ వేసుకుని నిద్రిస్తున్నారా



సౌకర్యవంతంగా ఉంటుందనే భావనతో ఇప్పుడు ప్రతిఒక్కరూ జీన్స్ ధరిస్తున్నారు. పని ఒత్తిడి వల్ల అలసిపోయి ఇంటికి వచ్చినప్పుడు, ప్రయాణాల్లో, బంధు మిత్రుల ఇళ్లకు వెళ్లినప్పుడు... ఇలా కొన్ని సందర్భాల్లో జీన్స్‌తోనే నిద్రపోవడం పరిపాటి అవుతోంది. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. జీన్స్ ధరించి నిద్రపోవడం వల్ల కలిగే నష్టాలు ఇవే...


సాధారణంగా జీన్స్‌ని డెనిమ్ వస్త్రంతో తయారు చేస్తారు. ఇది చెమటను త్వరగా పీల్చుకోలేదు. ఇలా గంటలపాటు జీన్స్ ధరించి ఉండడం వల్ల జననేంద్రియాల వద్ద చెమట కారణంగా ఇన్ఫెక్షన్ సోకవచ్చు. దురద, దద్దుర్లు, చర్మం ఎరుపెక్కడం లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. అధికంగా చెమట పట్టే స్వభావం ఉన్నవారు జీన్స్ ఎక్కువగా ధరించకపోవడమే మంచిది.

గాఢంగా నిద్రపోతున్నప్పుడు శరీర ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. కానీ జీన్స్ ధరించినప్పుడు శరీరానికి గాలి తగలక వేడిగా అనిపిస్తుంది. అధికంగా చెమటపట్టి అసౌకర్యంగా ఉంటుంది. దీనితో నిద్రాభంగం అవుతుంది. అందుకే ఇంటికి రాగానే డ్రెస్ మార్చుకోవడం అలవాటు చేసుకోవాలి.

జీన్స్ దుస్తులు బిగుతుగా ఉంటాయి. వాటిని ధరించినప్పుడు గర్భాశయం, పొత్తికడుపు, నడుము భాగాల మీద ఒత్తిడి పడుతుంది. రక్తప్రసరణ కూడా సరిగా జరగదు. దీంతో నడుంనొప్పి, కడుపు ఉబ్బరం, నెలసరి సమస్యలు వస్తాయి.

జీన్స్ దుస్తులు చర్మాన్ని పట్టి ఉంచుతాయి. దీనివల్ల నడుము, మోకాళ్ల దగ్గర చర్మం ఒరుసుకుపోయి వాపులు వస్తాయి.జీన్స్ వేసుకుని పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ప్రభావితమవుతుంది. అజీర్తి, మలబద్దకం రావచ్చు.కేవలం రాత్రిపూట మాత్రమే కాదు పగలు కూడా మరీ బిగుతుగా ఉండే జీన్స్ వేసుకోకూడదు. కాస్త వదులుగా ఉండేవి, కాటన్‌తో రూపొందించినవి ఎంపిక చేసుకోవడం మంచిది.

# భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!



హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్)

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్దతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి.

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొదరగా ఉన్నారు.

అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా

కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు.

ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గించుకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

# హామీల అమలుతో రేవంత్ సత్తా

- పథకాలను గట్టెక్కించే యత్నం
- సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం

హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్)

ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ



చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు.

మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్దమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త అవసరం



హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్)


సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధాన్ని నివారించకపోతే ప్రజలు వ్యాధులబారిన పడాల్సి వస్తుందన్నారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్‌డీలు గ్రామాల్లో పారిశుద్ధ్యంపై తగిన దృష్టి సారించాలన్నారు. అలాగే పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రైన్ల నిర్వహణపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడానికి పంచాయతీ అధికారులే కారణమన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖాధికారులు గుత్తేదారులతో పనులను చేయించాలన్నారు. ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి ఏ పనులు పెండింగులో ఉన్నాయో తెలియజేస్తే పైఅధికారులతో తాను మాట్లాడి అనుమతులు మంజూరు చేయిస్తానని చెప్పారు.

# 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్



తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష –టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి



తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్ మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

# చరిత్ర సృష్టించే దిశగా రిషబ్ పంత్

ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టుకు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది. జూలై 23న ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్?లో 2-1తో వెనకబడ్డ భారత్ నాలుగో మ్యాచ్‌లో నెగ్గి సిరీస్?ను సమం చేయాలని భావిస్తోంది. ప్రస్తుత సిరీస్?లో టీమ్‌ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటికే రెండు సెంచరీలు సహా 425 పరుగులు చేశాడు. ఈ క్రమంలో నాలుగో టెస్టులో పంత్?ను పలు రికార్డులు ఊరిస్తున్నాయి. ప్రస్తుతం నాలుగో ఎడిషన్ వరల్డ్?టెస్టు ఛాంపియన్?షిప్ టోర్నమెంట్ నడుస్తోంది. ఇందులో టీమ్‌ఇండియా సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ రికార్డును పంత్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. మొత్తం డబ్ల్యూటీసీ హిస్టరీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా రోహిత్ శర్మ టాప్‌లో కొనసాగుతున్నాడు. రోహిత్ 69 ఇన్నింగ్స్‌లో 2716 పరుగులు చేశాడు.ఈ లిస్ట్?లో రిషభ్ 2677 (66 ఇన్నింగ్స్) పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే పంత్ మరో 40 పరుగులు బాదితే డబ్ల్యూటీసీలో అత్యధిక పరుగులు బాదిన టీమ్‌ఇండియా బ్యాటర్?గా టాప్?లోకి దూసుకెళ్తాడు. ప్రస్తుతం పంత్ ఉన్న ఫామ్?లో 40 పరుగులు బాదడం పెద్ద విషయమేమీ కాదు.

నాలుగో టెస్టులోనే ఈ ఘతన సాధించే ఛాన్స్ ఉంది. మాంచెస్టర్ టెస్టులో పంత్ ముంగిట 61ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత వికెట్ కీపర్ బ్యాటర్‌గా రికార్డ్ కొట్టే అవకాశం ఉంది.

1964లో భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?లో టీమ్‌ఇండియా బ్యాటర్ బుద్ధి కుందరాన్ 10 ఇన్నింగ్స్?లో 525 పరుగులు చేశాడు. అప్పట్నుంచి ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత కీపర్?గా కుందరాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.అలాగే టెస్టు సిరీస్?లో 500ం రన్స్ చేసిన ఏకైక భారత వికెట్ కీపర్?గానూ కుందరాన్ ఉన్నాడు. ఇక పంత్ ఈ సిరీస్?లో ఇప్పటికే 6 ఇన్నింగ్?ల్లో 7.80 యావరేజ్?తో 425 పరుగులు చేశాడు. మిగిలిన రెండు టెస్టుల్లో ఇంకో 101 రన్స్ నమోదు చేస్తే పంత్ 61ఏళ్ల రికార్డ్?ను బ్రేక్ చేసినట్లవుతుంది. టెస్టు సిరీస్?లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డ్ సృష్టిస్తాడు.అంతేకాకుండా ఓ టెస్టు సిరీస్?లో వికెట్ కీపర్ బ్యాటర్ బాదిన అత్యధిక పరుగులు 606. సౌతాఫ్రికా- ఆస్ట్రేలియా 1966-67 టెస్టు సిరీస్?లో సఫారీ వికెట్ కీపర్? డెనిస్ లిండ్సే 5 మ్యాచ్?ల్లో 606 రన్స్ చేశాడు. అప్పట్నుంచి ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగు బాదిన బ్యాటర్?గా వరల్డ్ రికార్డ్ డెనిస్ పేరిటే ఉంది. ఈ సిరీస్?లో పంత్ మరో 182 రన్స్ చేస్తే, ఈ ప్రపంచ రికార్డ్ సైతం తన పేరిట లిఖించుకోగలడు.కాగా, ఓ టెస్టు ఫార్మాట్ చరిత్రలో ముగ్గురంటే ముగ్గురు వికెట్ కీపర్లు ఓ సిరీస్?లో 500ం రన్స్ పరుగులు సాధించారు. డెనిస్ లిండ్సే (సౌతాఫ్రికా), ఆండీ ఫ్లవర్ (జింబాబ్వే), కుందరాన్ (భారత్) మాత్రమే ఈ ఘనత సాధించారు. ప్రస్తుత సిరీస్?లో ఇరుజట్ల వికెట్ కీపర్లు పంత్ (425 రన్స్), జెమీ స్మిత్ (415 పరుగులు)కు అరుదైన ఘతన సాధించే అవకాశం ఉంది.

# చిత్రోదయం

# సప్త లోకాలను దాటుకుంటూ పోయాం

- సత్యలోకం నుంచే విశ్వంభర మొదలు
- స్టోరీలైన్ చెప్పేసిన దర్శకుడు వశిష్ట




చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?' అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు- నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు- సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

# క్రీడోదయం

# నితీశ్ కుమార్ రెడ్డికి కెప్టెన్‌గా ప్రమోషన్



ఇంగ్లాండ్ పర్యటనలో టీమ్‌ఇండియా స్టార్ ఆల్ రౌండర్ నితీశ్? కుమార్ రెడ్డి ఆకట్టుకుంటున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో బ్యాటింగ్‌లో నితీశ్‌రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో ఇన్నింగ్స్ రాకపోయినా, బౌలింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. జట్టుకు అవసరమైనప్పుడు వికెట్ పడగొట్టి బ్రేక్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో మాంచెస్టర్ టెస్టులోనూ నితీశ్ జట్టులో ఉండడం ఖాయంగా కనిపిస్తుంది.ఇదిలా ఉండగా, నితీశ్‌కు మరో అద్భుతమైన అవకాశం వచ్చింది. అతడు తాజాగా కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక నితీశ్ కూడా కెప్టెన్‌గా జట్టును ముందుకు నడిపించనున్నాడు. మరి నితీశ్ కెప్టెన్‌గా ఎలా ఎంపికయ్యాడు. రీసెంట్‌గా అతడిని భీమవరం బుల్స్ జట్టు కొనుగోలు చేసింది. అంతేకాకుండా తననే జట్టుకు సారిథిగా నియమించింది. ఇకపై ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో భీమవరం కెప్టెన్?గా? నితీశ్ రెడ్డి మనకు కనిపించనున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడు ఓ అరుదైన ఘనత సాధించాడు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న రెండో అతిపిన్న వయస్కుడిగా నిలవనున్నాడు. ప్రస్తుతం నితీశ్ వయసు 22 సంవత్సరాలు. నితీశ్ కంటే ముందు షేక్ రషీద్ ఈ లీగ్‌లో అతి పిన్న వయస్కుడైన కెప్టెన్?గా కొనసాగుతున్నాడు. అతడు 19 సంవత్సరాల వయసులో ఆంధ్ర లీగ్‌లో కెప్టెన్ అయ్యాడు.అయితే ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 7 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కాకినాడ కింగ్స్, తుంగభద్ర వారియర్స్, వైజాగ్ లయన్స్, విజయవాడ సన్‌షైనర్స్ ఉన్నాయి.ఈ టోర్నమెంట్ ఆగస్టు 8, 2025న ప్రారంభమవుతుంది. ఈ మొత్తం టోర్నమెంట్ దాదాపు 2 వారాల పాటు కొనసాగుతుంది. ఆగస్టు 24న జరగనున్న ఫైనల్?తో 2025న ఎడిషన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ముగుస్తుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నీ విశాఖపట్నంలోని వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతాయి. ఇది 2022లో ప్రారంభమైంది. ఇప్పటివరకు మూడు విజయవంతమైన ఎడిషన్‌లను పూర్తి చేసింది. ఈ మూడు ఎడిషన్‌లలో, కోస్టల్ రైడర్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్ టైటిల్‌ను గెలుచుకున్నాయి.

## బుమ్రా ఆడినప్పుడే భారత్ ఎక్కువ మ్యాచ్‌ల్లో ఓడిపోయింది!

**ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్**

ఇంగ్లాండ్ పర్యటనలో మూడు మ్యాచ్?ల తర్వాత ఆతిథ్య జట్టు 2-1తో లీడ్?లో కొనసాగుతోంది. ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య జూలై 23న నాలగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్?కు ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం వేదిక కానుంది. ఇందులో నెగ్గి సిరీస్?ను సమం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా జట్టు కూర్పుపై అందరి దృష్టి నెలకొంది.అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ కారణంగా ఈ సిరీస్?లో మూడు మ్యాచ్?లే ఆడుతాడని మేనేజ్?మెంట్ ఇప్పటికే చెప్పింది. చెప్పినట్లే తొలి మ్యాచ్?లో ఆడిన బుమ్రా, రెండో టెస్టులో బెంచ్?కు పరిమితమయ్యాడు. ఇక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో మళ్లీ బరిలోకి దిగాడు. ఇక మిగిలిన రెండు మ్యాచ్?ల్లో బుమ్రా ఏదైనా ఒకే మ్యాచ్?లో ఆడే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం వెనుకంజలో ఉన్న టీమ్‌ఇండియా సిరీస్ నెగ్గాలంటే తదుపరి రెండు టెస్టుల్లోనూ విజయం సాధించాల్సిందే. ఈ లెక్కన బుమ్రా తదుపరి రెండింట్లో ఏ టెస్టులో ఆడాతాడని ఆసక్తి నెలకొంది.అయితే ఇలాంటి పరిస్థితుల్లో బుమ్రా విషయంలో టీమ్‌ఇండియా తమ ప్లాన్ మార్చుకోవాలని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ అన్నాడు. ఈ సిరీస్?లో బుమ్రా మూడు మ్యాచ్?లే ఆడతాడని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశాడు. అయితే ఈ సిరీస్?లో ఇప్పటివరకు బుమ్రా ఆడిన రెండు మ్యాచ్?ల్లోనూ భారత్ ఓడిందని, ఎడ్జ్?బాస్టన్?లో విజయం సాధించిన టెస్టులో అతడు ఆడలేదని పేర్కొన్నాడు."బుమ్రా ఐదింట్లో మూడు టెస్టులే ఆడతాడని గంభీర్ చెప్పాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609